GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 8 | సంచిక : 02 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 17.07.2025 | పేజీలు : 4

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జిఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

గంటన్నరపాటు జరిగిన సమావేశం

బనకచర్ల పై చర్చ జరగలేదు

సీఎం రేవంత్‌రెడ్డి

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ చర్చలు

టీ మీడియా,జులై16,ఢిల్లీ బ్యూరో:తెలుగు రాష్ట్రాల నడుమ జల వివాదాలపై ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌సారధ్యంలోఇద్దరుసీఎంలతోగంటన్నరపాటు కీలక సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీ నుంచి బనకచర్ల కడతామన్న ప్రతిపాదన భేటీలో రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని అన్నారు. కృష్ణాజలాల వినియోగంపై నిపుణులు, అధికారులతో త్వరలో కమిటీ ఏర్పాటు చేసి దాని నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం : శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందన్న సీఎం నదీజలాల సమస్యలపై కమిటీ చర్చించాక తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం తాము చేస్తున్నామని, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలిపారు. అన్నీ అనుమానించుకుంటూపోతేముందుకుసాగలేమనికుండబద్దలుకొట్టారు.టెలిమెట్రీల ఏర్పాటు, శ్రీశైలం మరమ్మత్తులు : ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్ర మాత్రమే పోషించిందని సీఎం రేవంత్? రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఎవరి వైపు కూడా మాట్లాడలేదని, ఈ భేటీ కచ్చితంగా తెలంగాణ విజయంగానే భావిస్తున్నామని అభిప్రాయపడ్డారు. టెలిమెట్రీల ఏర్పాటు, శ్రీశైలం మరమ్మత్తులకు ఏపీ అంగీకరించడం తమ విజయమే అని చెప్పారు. కృష్ణా జలాల వినియోగంపై కమిటీ ఏర్పాటుకు ఏపీ అంగీకరించడం కూడా తెలంగాణ విజయమేనని అన్నారు. ఈ కీలక భేటీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ జడ్జి తరహా పాత్ర పోషించినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు కడుతమంటే కదా మేము ఆపమని చెప్పడానికి, అజెండాలో బనకచర్ల ప్రాజెక్టే చర్చకు రానప్పుడు, ఆపమనే చర్చ రాదు. గోదావరి, కృష్ణా నదులపై ఉన్న సమస్యలపై చర్చ జరిగింది. ఈ సమస్యలపై ఒక కమిటీ వేసి నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందనే విషయాలు చర్చించాం. ఈ సమావేశంలో ప్రధానంగా 4 అంశాలనే తీసుకున్నాం

గత ప్రభుత్వం అలసత్వం

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడతూ కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై కొన్ని సందేహాలు ఉన్నాయని, టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? విభజన చట్టంలో స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. టెలిమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని, ప్రస్తుతం అన్ని పాయింట్లలో యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకరించాయని తెలిపారు. టెలిమెట్రీల ఏర్పాటుకు ఖర్చును తామూ భరిస్తామని చెప్పిన ఉత్తమ్ తెలంగాణ సూచనల మేరకు శ్రీశైలం డ్యామ్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు వివరించారు.విభజన చట్టం ప్రకారం శ్రీశైలం డ్యామ్ మరమ్మత్తుల పూర్తి బాధ్యత ఏపీ ప్రభుత్వానిదేనని, కేంద్రం సూచనల మేరకు శ్రీశైలం మరమ్మత్తులకు ఆంధ్రప్రదేశ్? అంగీకరించినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. విభజన చట్టం ప్రకారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును అమరావతిలో ఏర్పాటు చేసుకునేందుకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు వెల్లడించారు.కృష్ణాజలాల వినియోగంపై నిపుణులు, అధికారులతో కమిటీ ఏర్పాటు వారంలోగా పూర్తవుతుందని తెలిపారు. నిపుణులు, అధికారుల కమిటీ నెల రోజుల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. దిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఎంపీలు సురేశ్ కుమార్ షెట్కర్, రఘువీర్ రెడ్డి, వంశీకృష్ణ, మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ పాల్గొన్నారు.

చనిపోయినా యాక్టివ్ గా ఆధార్ నంబర్లు

బయటపడ్డ విస్తుపోయే నిజాలు

టి మీడియా, జులై16, ఢిల్లీ బ్యూరో :

దేశంలో ప్రధాన గుర్తింపు పత్రమైన ఆధార్ కార్డుల గురించి కీలక విషయాలు బయటపడ్డాయి. ఆధార్ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి కేవలం 1.15 కోట్ల కార్డు నంబర్లను మాత్రమే ఉడాయ్ డీయాక్టివేట్ చేసినట్లు తేలింది. ఇప్పటివరకు 16 ఏళ్లలో కోట్ల మంది చనిపోయినా నిలిపివేసిన కార్డు నంబర్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉన్నట్లు వెల్లడైంది. సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసిన దరఖాస్తు ద్వారా ఈ విషయం వెల్లడైందని ఓ జాతీయ మీడియా తన కథనంలో తెలిపింది.

కార్డుల డీయాక్టివేషన్ తక్కువ

2025 జూన్ నాటికి భారతదేశంలో 142.39 కోట్ల ఆధార్ హోల్డర్లు ఉన్నారు. ఐక్యరాజ్య సమితి జనాభా నిధి ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నాటికి దేశ జనాభా 146.39 కోట్లుగా ఉంది. కాగా, సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) డేటా ప్రకారం 2007-2019 వరకు సగటున ప్రతి ఏటా 83.5 లక్షల మంది మరణించారు. ఇలా ఇన్నేళ్లలో కోట్లమంది మరణించినా ఉడాయ్ డీయాక్టివేట్ చేసిన కార్డు నంబర్ల సంఖ్య తక్కువగానే ఉంది. దాదాపు మరణించినవారి 10 శాతం ఆధార్ కార్డులనే మాత్రమే డీయాక్టివేట్ చేసింది.

ఉడాయ్ ఏమందంటే?

కాగా, ఇదే విషయంపై ఆర్టీఐ దరఖాస్తుదారుడికి ఉడాయ్ సమాధానమిచ్చింది. మరణించిన వారి ఆధార్ డీయాక్టివేట్ ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉంటుందని ఉడాయ్ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే మరణ ధ్రువీకరణ పత్రాలు, మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేస్తామని వెల్లడించింది. మరణాల ఆధారంగా ప్రతి ఏటా జరిగిన ఆధార్ నంబర్ల డీయాక్టివేట్ గురించి సరైన సమాచారం తమ వద్ద లేదని స్పష్టం చేసింది. మరణించివారి ఆధార్ కార్డుల సంఖ్య గురించి తమ వద్ద ఎటువంటి ప్రత్యేక డేటా లేదని వెల్లడించింది.

యాక్టివ్‌లో ఉండడంపై ఆందోళనలు

కాగా, మరణించినవారి ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేయడకపోవడం, అలాగే మృతుల ఆధార్ యాక్టివేట్?లో ఉండడం పట్ల ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. యాక్టివ్?గా ఉన్న ఆధార్?లను దుర్వినియోగం చేసే అవకాశాలుంటాయని పలువురు నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఈ ఐడీ లింక్ ఉన్న ఇతర సర్వీసులపైనా ప్రభావం ఉంటుందని సూచిస్తున్నారు. నకిలీలను నివారించేందుకు సివిల్ డెత్ రిజిస్ట్రీలు, ఆధార్ డేటాబేస్ నిర్వహణలో సమన్వయం ఉండాలని, ఇది తక్షణ అవసరమని హెచ్చరించారు.16 ఏళ్ల క్రితం అంటే 2009లో ఆధార్ ప్రోగ్రామ్?ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అప్పటి నుంచి ఈ ఏడాది జూన్ వరకు దేశంలో 142.39 కోట్ల మంది ఆధార్ కార్డులు పొందారు. దేశంలో ఇదొక ప్రధాన గుర్తింపు పత్రంగా ఉంది. అయితే మృతుల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ సంఖ్య తక్కువ ఉండడంతో దేశ ప్రజల్లో ఒకింత ఆందోళన చెలరేగుతోంది.

అన్ని పథకాలకు తప్పనిసరి

పదేళ్ల క్రితం ఆధార్ కార్డులను పొందిన వారు వాటిని అప్డేట్ చేసుకోవాలని ఉడాయ్ నుంచి వినియోగదారుల ఫోన్లకు మెసేజ్?లు వస్తున్నాయి. అప్పుడు ఊరూరా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పదేళ్ల వరకు మాత్రమే చెల్లుబాటయ్యే విధంగా నిబంధనలు తీసుకువచ్చారు. అందుకే ప్రతీ పదేళ్లకు ఒకసారి ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం అన్నింటికీ ఆధార్ కార్డు కీలకమైపోయింది. బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేయడం, విద్యార్థుల అడ్మిషన్లు, పింఛన్లు, ఉద్యోగ నియామకాలు, రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రైతు భరోసా లాంటి వాటికి ఆధార్ తప్పనిసరి.

గవర్నర్ ఆమోదిస్తారా..?

- నెక్స్ట్ ప్లాన్ ఏంటి..?
- బీసీ రిజర్వేషన్ల చుట్టూ పొలిటికల్ వార్

టి మీడియా, జులై16,హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ నిర్ణయం కీలకం కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపితేనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉంటుంది. ఒకవేళ గవర్నర్ తిరస్కరించడమో లేక అభ్యంతరాలు వ్యక్తం చేస్తే రిజర్వేషన్ల పెంపు నిలిచిపోయే ప్రమాదం ఉంది. మరి ఈ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం పెడతారా? లేక న్యాయ, రాజ్యాంగ పరిశీలనకు పంపుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ రాజ్యాంగ పరిశీలనకు పంపిస్తే మాత్రం నిర్ణయం తీసుకునేందుకు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గవర్నర్ ఆర్డినెన్స్‌ను తిరస్కరిస్తే పరిస్థితి ఏమిటీ, ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందనే అంశంపై కూడా ఉత్కంఠ నెలకొంది.మరోవైపు బీసీ రిజర్వేషన్ల చుట్టూ తెలంగాణలో పొలిటికల్ వార్ కంటిన్యూ అవుతూనే ఉంది. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని తాము ఒప్పుకోబోమని, ఆ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిస్తే తిరస్కరిస్తామని తెలంగాణ బీజేపీ చెబుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10% రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమని మండిపడుతున్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలంగాణ బీజేపీ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇటు ప్రభుత్వం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాన్ని సీరియస్‌గా తీసుకొని.. మరింత వేగంగా ముందుకెళ్తోంది. అందులోభాగంగానే ఆర్డినెన్స్ ఫైల్ రాజ్‌భవన్‌కు వెళ్లింది. సంబంధిత మంత్రి, సీఎం సంతకాలు చేసి గవర్నర్ జిష్ణుదేవ్ శర్మకు ఆర్డినెన్స్ ఫైల్‌ను పంపారు. 285(A) సెక్షన్‌లో సవరణ చేస్తూ ఎటువంటి లీగల్ చిక్కులు రాకండా ముసాయిదా డ్రాఫ్ట్‌ను గవర్నర్‌కు పంపారు. గవర్నర్ నుంచి ఆమోదం రాగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది ప్రభుత్వం. అయితే గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

వానాకాలంలోనూ కరెంట్‌కు డిమాండ్

3లో..

ఆర్టీఏలో...

ఏఐ టెక్నాలజీ

ఏజెంట్ల దందాకు చెక్ పడినట్లేనా?

టి మీడియా, జులై16,హైదరాబాద్ బ్యూరో : రవాణా శాఖ ఎన్ని విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. దీనికి ప్రధాన కారణం కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల్లో అనేకమంది ఏజెంట్లతో దోస్తీ కట్టడమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సహకారంతో రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. టెక్నాలజీ వినియోగించి రవాణాశాఖ కార్యాలయాలు, ఆర్టీవో చెక్ పోస్టులపై నిఘా పెట్టి సత్ఫలితాలను సాధిస్తోంది. ఏంజెట్ వ్యవస్థను రూపుమాపడమే లక్ష్యంగా ముందుకెళ్తోన్న రవాణా శాఖ అందుకు ఆచితూచి వ్యవహరిస్తోంది. ఫలితంగా వినియోగారులకు మేలు జరుగుతుందని రవాణా శాఖ భావిస్తోంది. ఇంతకీ రవాణాశాఖ తీసుకున్న నిర్ణయాలు ఏంటి? వాటితో వాహనదారులకు చేకూరే లాభమేంటి?.ఆచరణకు నోచుకోని కేంద్రీకృత విధానం : వాహనాలు రోడ్డెక్కాలంటే రిజిస్ట్రేషన్, వాటిని నడిపేవారికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. అందులో భాగంగానే రాష్ట్రంలోని 62 ఆర్టీవో కార్యాలయాలు ఏటా సుమారు 36 లక్షల వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తున్నాయి. అయితే ఏజెంట్ల వ్యవస్థకు స్వస్తి పలికి అవినీతికి చెక్ పెట్టేందుకు రవాణా శాఖ అధికారులు సిద్ధమయ్యారు. మహారాష్ట్రలో మాదిరిగా కేంద్రీకృత విధానంలో కేంద్ర కార్యాలయం నుంచే వివిధ కార్డులు నేరుగా వినియోగదారుల ఇళ్లకు పంపించి అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలని భావిస్తున్నారు. 2నెలల కిందే సూత్రప్రాయంగా ఓ నిర్ణయం తీసుకున్నప్పటికీ అది మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో వినియోగదారులకు ఏజెంట్ల వ్యవస్థ నుంచి తిప్పలు తప్పడం లేదు.ఏజెంట్లతో కలిసి అవినీతికి పాల్పడుతోన్న అధికారులు – ఏఐ టెక్నాలజీతో రవాణాశాఖ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లోనే ఏజెంట్ల షాపులు ఉంటాయి. అధికారుల నిర్లక్ష్యపు సమాధానంతో వినియోగదారులు విసిగిపోతారు. అదిలేదు, ఇదిలేదు అని పదేపదే తిప్పించుకుంటారు. కేవలం అధికారుల దాటవేసే సమాధానాలతో వాహనదారులు ఇబ్బందులకు గురువుతున్నారు. ఇలా సమయం వృథా, అధికంగా డబ్బులు ఖర్చవుతుండటంతో వాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఏజెంట్లను ఆశ్రయించవలసి వస్తోంది. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఏజెంట్ల దగ్గరికి వెళ్లాల్సి వస్తోందని వాహనాదారులు వాపోతున్నారు.వాహనాన్ని స్క్రాప్? చేయడానికి నేను మూడు రోజుల నుంచి వస్తూనే ఉన్నాను. ఇంకా ఎన్ని సార్లు రావాలో తెలియదు. అదే ఏజెంట్? దగ్గరకు వెళితే ఫోన్ల మీదనే పని పూర్తి చేస్తాడు. ఇంత బిజీ లైఫ్?లో సొంత పనులు ఆపేసుకోని ట్రాఫిక్?లో రావాలంటే టైమ్? వేస్ట్?, ఖర్చు. ఇవన్నీ కాకుండా డబ్బులు ఇస్తే ఏజెంటే అన్ని పనులు పూర్తి చేస్తాడు" – వాహనదారుడు

సరైన పత్రాలు, డ్రైవింగ్ నైపుణ్యం లేనివాళ్లు

అధికారుల నిర్లక్ష్యం కారణంగా డ్రైవింగ్‌లో నైపుణ్యం, సరైన ధృవ పత్రాలు లేనివాళ్లు కూడా ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. నేరుగా అధికారుల వద్దకు వెళితే కచ్చితంగా రూల్స్ పాటించాలి. అవే ఏజెంట్ల ద్వారా వెళితే సులువుగా పనైపోతుంది. దీంతో అన్ని పత్రాలు ఉన్నవాళ్లు సైతం ఏజెంట్ల దగ్గరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సాధారణంగా వాహనం కొనుగోలు సమయంలోనే డీలర్లు లైఫ్ టైమ్ రిజిస్ట్రేషన్ ట్యాక్స్ వసూలు చేస్తారు. అనంతరం ఏజెంట్ల ద్వారా ఆ ట్యాక్స్?ను ఆర్టీవోకు పంపుతారు.అక్కడ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు ఆ పత్రాలను నేరుగా వాహన యజమానికి ఇవ్వకుండా కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా దళారుల చేతుల్లో పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ అవినీతిని నియంత్రించేందుకు కేంద్రం రహదారి భద్రత చట్టంలో భాగంగా 2016లో పలు మార్గదర్శకాలను జారీ చేసింది. వాహనాలు షోరూంలోనే శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, అది ఏ మాత్రం అమలుకు నోచుకుంటుందనేది తెలియని పరిస్థితి.

ప్రైవేటు ఏజెంట్ల దందా

ఇటీవల రాష్ట్రంలోని రవాణాశాఖ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. హైదరాబాద్‌లోని తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయంలో తనిఖీలు చేయగా 13 మంది ఏజెంట్ల దగ్గర వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సులు భారీగా లభించాయి. ఓ ఏజెంటు దగ్గర ఏకంగా 250 ఆర్?సీలు, లైసెన్సులు దొరకడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో దాదాపు 30పై చిలుకు ఆర్టీవో కార్యాలయాల్లో ఇదే పరిస్థితి. రవాణా అధికారులు సైతం అవినీతికి పాల్పడటం ఏసీబీ అధికారులు గుర్తించారు. గడిచిన రెండేళ్లలో జరిపిన దాడుల్లోనూ అధికారులు సైతం ఏసీబీకి పట్టుబడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

జంటగా వెళ్లి - ఒంటరిగా వచ్చాడు

● ఇంటర్ విద్యార్థిని హత్యపై కొనసాగుతున్న దర్యాప్తు

టి మీడియా, జులై16,జమ్మలమడుగు :

కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని హత్యపై మిస్టరీ కొనసాగుతోంది. ఈ హత్య ఎవరు చేశారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గండికోటకు అమ్మాయిని తీసుకెళ్లిన లోకేశ్ అనే యువకుడిపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు, మరికొందరి పాత్ర పై కూడా ఆరాతీస్తున్నారు. ఆ నాలుగు గంటల పాటు గండికోటలో ఏం జరిగిందని దానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అమ్మాయి లివర్ పగిలి పోయినట్లు పోస్టుమార్టం నివేదికలో తేలడంతో, ఎవరో దాడి చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.కడప జిల్లా ప్రొద్దుటూరులో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జమ్మలమడుగు మండలం గండికోటలో అనుమానాస్పద రీతిలో మృతి చెందడం పైన పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం అమ్మాయిని గండికోటకు తీసుకెళ్లిన లోకేశ్ అనే యువకుడిపై బీఎన్ఎస్ యాక్ట్ 103 సెక్షన్ కింద హత్య కేసు నమోదు చేశారు. ఇంటర్ విద్యార్థిని కొండగుట్టలో దుస్తులు లేకుండా చనిపోవడం వెనక ఇంకా ఎవరి పాత్ర ఉందనే దానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా సోమవారం ఉదయం 8:30 గంటలకు గండికోట టోల్?గేట్ లోపలికి ఇంటర్ విద్యార్థిని, లోకేశ్ పల్సర్ బైక్ పైన వెళ్లారు.

ఆ నాలుగు గంటల మధ్య ఏం జరిగింది?

అయితే ఉదయం 10:30 గంటలకే ఒంటరిగా లోకేశ్? బైక్ పైన తిరిగి వెళ్లిపోవడం సీసీటీవీ కెమెరాలో కనిపించింది. అమ్మాయిని గండికోట పార్కింగ్ ప్లేస్?లో వదిలి బస్సుకు వెళ్లాలని చెప్పి తాను ఇంటికి వెళ్లిపోయినట్లు నిందితుడు లోకేశ్ పోలీసులకు తెలిపాడు. అయితే మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఇంటర్ విద్యార్థిని గండికోట పరిసర ప్రాంతాల్లోనే తిరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు, టవర్ లోకేషన్, సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఏం జరిగిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆ నాలుగు గంటల సమయంలో ఈ అమ్మాయిని ఎవరు హత్య చేశారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉన్న కొందరు సిబ్బందిని విచారించారు.

అత్యాచారం జరగలేదు

ఇతర ప్రాంత వ్యక్తులు ఎవరైనా అక్కడికి వచ్చి అమ్మాయిని ఏదైనా చేశారా, లేకపోతే లోకేశ్ తరపు అల్లరి మూకలు అఘాయిత్యానికి పాల్పడ్డారా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. దీంతోపాటు అమ్మాయి కుటుంబ సభ్యులు కూడా పరువు కోసం హత్య చేశారా అనే కోణంలో వారిని కూడా పిలిచి విచారిస్తున్నారు. ఎర్రగుంట్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి లోకేశ్ కావడంతో, ఆయన చుట్టుపక్కల ఉన్నటువంటి స్నేహితులను కూడా విచారిస్తున్నారు. వారి బంధువులను సైతం పిలిచి విచారణ చేస్తున్నారు. క్లూస్ టీం ఆధారాలు, డాగ్స్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు అందించిన ఆధారాలన్నింటినీ కూడా పరిశీలన చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం అమ్మాయి పైన ఎలాంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించారు.

పోస్టుమార్టం రిపోర్టులో కీలక విషయాలు

అయితే అమ్మాయి లోపల శరీర భాగాలను పరిశీలిస్తే కాలేయం పగిలిపోయినట్లు వైద్యులు గుర్తించారు. అంటే పొట్టపైన, ఛాతి పైన బలంగా దాడి చేయడంతోనే లివర్ పగిలిపోయి ఉంటుందని వైద్యులు భావిస్తున్నారు. అంటే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అమ్మాయి పైన దాడి చేసి చంపి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఒంటిపైన బట్టలు ఎవరు తొలగించారు అనే దానిపై కూపీ లాగుతున్నారు. అది ఎవరు చేశారు, ఏంటి అనే దానిపై ఆ ప్రాంతంలో తిరిగిన వ్యక్తుల టవర్ లోకేషన్లు, ఫోన్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గండికోట ప్రాంతాల్లో ఎవరెవరు సంచరించారు? ఎంతమంది పర్యాటకులు వచ్చారు అనే దానిపై ఆరా తీస్తున్నారు.వారి ఫోన్ కాల్ డేటా, టవర్ లోకేషన్స్ అన్నీ కూడా ఉదయం నుంచి రాత్రి వరకు పోలీసులు అధ్యయనం చేయడంలో నిమగ్నమయ్యారు. త్వరలోనే కేసు కొలిక్కి వస్తుందని పోలీసు అధికారులు భావిస్తున్నారు. ఇంటర్ విద్యార్థిని హత్యపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు సాగుతోంది. మరోవైపు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ జమ్మలమడుగు చేరుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా ఎస్పీ జమ్మలమడుగులోనే మకాం వేసి కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నించారు. ప్రొద్దుటూరు జమ్మలమడుగు పోలీస్ బృందాలు, సాంకేతిక బృందాలు, ఫోరెన్సిక్ నిపుణులు, సీసీ టీవీ ఫుటేజ్ వెలికి తీసే పనుల్లో అందరూ నిమగ్నమయ్యారు. ఇంటర్ విద్యార్థిని మృతదేహానికి రాత్రి పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసులో పలువురు అనుమానితులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

అంత్యక్రియలు పూర్తి : ఇంటర్ విద్యార్థిని అంత్యక్రియలు ఆమె స్వగ్రామంలో నిర్వహించారు. రాత్రి జమ్మలమడుగు ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. బుధవారం ఉదయం ఎర్రగుంట్ల మండలంలోని ఆమె స్వగ్రామంలో అమ్మాయి మృతదేహాన్ని చూసేందుకు గ్రామ మొత్తం ఇంటి వద్దకు చేరుకుంది. గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది. స్థానిక శ్మశాన వాటికలో అమ్మాయి అంత్యక్రియలు కుటుంబ సభ్యులు పూర్తి చేశారు. తన కుమారుడు అమ్మాయిని గండికోటకు తీసుకెళ్లడం తప్పేనని లోకేశ్ తల్లి అంగీకరించారు. అయితే ఈ హత్య మాత్రం తన కుమారుడు చేసి ఉండడని భావిస్తున్నారు.

శాకాంబరి అవతారంలో పెద్దమ్మతల్లి

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి) :

కారేపల్లి శ్రీ పెద్దమ్మతల్లిని బుధవారం శాకాంబరిగా అలంకరించారు. ప్రతి ఏటా ఆషాఢమాసం బుధవారం అమ్మవారిని శాకాంబరిగా అలంకరిస్తారు. ఆలయ అర్చకులు మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని కూరగాయలతో ఆలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరిగా అలంకరించిన అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పెర్ని వెంకటేశ్వర్లు, తురక నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.టి మీడియా, జూలై 16, ఖమ్మం బ్యూరో:

పొంగులేటిపై వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

● వట్టికూటి సైదులు గౌడ్

టీ మీడియా జులై 16, ముదిగొండ :

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) పై బీఆర్ఎస్ చెందిన జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నాయి. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వట్టికూటి సైదులు గౌడ్ ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తీవ్ర హెచ్చరికలు చేశారు.పదవిలో ఉన్నప్పుడు ప్రజల బాగోగుల గురించి ఆలోచిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాల అమలులో ముందుండే నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అలాంటి సేవా దృక్పథం గల మారాజు మీద అసత్య ఆరోపణలు చేయడం అనాగరికపు రాజకీయాల ప్రతిరూపం," అని సైదులు గౌడ్ అన్నారు.పొంగులేటి శీనన్న నాయకత్వ గుణాలు, సామాజిక స్పృహ, ప్రజలతో మమేకం అయ్యే తత్వం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన అంశాలు. ఆయన రోజు రోజుకు పెరుగుతున్న ప్రజాదరణను ఓర్పు చేయలేక, రాజకీయ అసహనంతోనే జగదీష్ రెడ్డి ఇలా వ్యాఖ్యలు చేస్తున్నాడు. ఇది అసలు సరైన రాజకీయ విధానం కాదని" ఆయన మండిపడ్డారుఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారానే బీఆర్ఎస్ నాయకులు తమ స్థాయిని ప్రజలకు చూపించుకుంటున్నారు. మేం మౌనంగా ఉంటే అది బలహీనతగా భావించొద్దు. పొంగులేటిపై ఇంకెవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు. ప్రతి ఒక్క నేత భాషా నియంత్రణ పాటించాలి. అనవసర విమర్శలతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేయొద్దు" అని గట్టిగా హెచ్చరించారు.శీనన్న ప్రజల మనసులో చోటు దక్కించుకున్న నాయకుడు. ఆయనకు ప్రజలే రక్ష. ఆయనపై నిందలు వేయడం అంటే ప్రజలే తిడతారు. ఇకపై అలాంటి మాటలు మళ్లీ వినిపించకూడదని కాంగ్రెస్ పార్టీ తరపున గట్టి హెచ్చరిక ఇస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

వృత్తి న్నైపుణ్యం పెంచుకోవాలి

● సంక్షేమానికి భరోసా ● ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి) :

ఫోటో, వీడియోగ్రాఫర్లు సాంకేతికతను అందిపుచ్చుకోని వృత్తిన్నైపుణ్యం పెంచుకోవటంతోనే భవిష్యత్తు ఆదారపడి ఉందని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె.హుస్సెన్ అన్నారు. కారేపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సెన్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు వృత్తే ఆస్తి అని దానిలో సృజనాత్మకత చూపగల్గితే అందరి అభిమానంతో పాటు తన అభివృద్ధి కి బాటలు వేస్తుందన్నారు. నేడు ఫోటో, వీడియో గ్రాఫర్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. సాంప్రదాయ చిత్రీకరణతో పాటు కస్టమర్ల అభిష్టం మేరకు సాంకేతికతను జోడించాల్సి ఉంటుందన్నారు. ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ.10 తో రూ.1.70 లక్షలు భీమా, రూ.100 తో రూ.2.50లక్షలు భీమ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 138 మంది మృతుల కుటుంబాలకు సుమారు రూ.3 కోట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. కుటుంబ భరోసాకు ప్రత్యేక యాప్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

నూతన కమిటీ ప్రమాణస్వీకారం

కారేపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి యర్రబోలు సైదిరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్‌కుమార్, కోశాధికారి నీరుడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షులు మరగాని వెంకట్, నాయకులు నాగరాజు దేవర, వేముల నర్సింహరావు, కనికొండ అశోక్, తిరుమలరావు, కనకరావు, బాబా, కమతం రఘు, ఎస్.అదినారాయణ, లక్ష్మన్, రియాజ్, సీహెచ్.రాధాకృష్ణ, కుమ్మరి పాపారావు, కన్ని, అన్వర్, కొండ జ్యోతిబాసు, మేదరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లి మీద ప్రేమతో మొక్కను నాటాలి

● మై భారత్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అభిలాష్ హౌదేకార్

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటువంటి "ఏక్ పెడ్ మా కే నామ్" (ఒక మొక్క అమ్మ పేరు మీద) వంటి గొప్ప ఆలోచన ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని కాపాడాలి దిశగా ఈ గొప్ప మహా యాగాన్ని మొదలు పెట్టడం జరిగింది.మై భారత్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ అభిలాష్ హౌదేకార్ వనపర్తి పట్టణం లో చందాపూర్ రోడ్ లో ఒక మొక్క అమ్మ పేరు అనే భావన తో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జీవితంలో మన ఇంటినే కాదు మన పరిసరాలు చుట్టూ ప్రాంతాలను కూడా కాపాడుకోవాల్సిన అవసరం బాధ్యత మన అందరిపై ఉందని.చెట్లు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడమే కాకుండా జంతువులకు , పక్షులకు , సమస్త జీవరాశులకు ఎంతో దోహదపడుతుంది.చెట్ల వలన ఆక్సిజన్ సరఫరా చేస్తుంది , జీవ కోటి కి నీడ ను దాని వలన ఫర్నిచర్, కాగిత తయారీకి ఉపయోగ పడుతుంది.రాబోయే రోజుల్లో మనం భావి తరాల వారు తరతరాలు ఇంకా ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా ఉండాలి , బతకాలి అంటే ప్రతి ఒక్కరు మొక్క నాటలీ నాటిన ప్రతి మొక్క పేరు తమ తమ తల్లి పేరు పెట్టుకొని తల్లి మీ మనం ఎలా మంచిగా ప్రేమతో చూసుకుంటామో నాటిన ప్రతి మొక్కను మంచిగా చూసుకోవలనిపిల్లలు లను చూసి పెద్దలు ఆదర్శం తీసుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గొప్ప సందేశాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గజ రాజుల తిరుమలేశు,నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ భయందర్, లోకేష్ , స్కూల్ యాజమాన్యం , స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

టీ మీడియా, జులై 16 ,పాలేరు ప్రతినిధి:

తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ఖమ్మం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ రమణ పరిశీలించారు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర నేతృత్వంలో గ్రామస్తులకు ఉచిత వైద్య సలహాలు, రక్త పరీక్షలు, జ్వర పరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలు అందించారు అనంతరం జిల్లా వైద్యాధికారి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం బీరోలను పరిశీలించారు. ఈ సందర్భంగా జ్వరాల సర్వే, డ్రై డే చర్యలు, డెంగ్యూ నివారణ చర్యలు, సికిల్ సెల్ స్క్రీనింగ్, ఆరోగ్య డేటా ఆన్‌లైన్ అప్డేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం అని ఆయన సూచించారు ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర మాట్లాడుతూ, "డెంగ్యూ కేసులు వర్షాకాలంలో పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండనీయకుండా చూడాలి. వాటర్ ట్యాంకులు, కూలర్లు, నిల్వ డబ్బాలు శుభ్రంగా ఉంచాలి. దోమల నివారణకు మశరీలు, కాయిల్లు వాడాలి. జ్వరం వచ్చిన వెంటనే వైద్య సాయం తీసుకోవాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ నిరీష, పంచాయతీ కార్యదర్శి శ్రీ అంజి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

● ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజం ● తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

టీ మీడియా జులై 16, ముదిగొండ :

ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గత 3 సంవత్సరాలుగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ -1 గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మండల ప్రజలకు సేవలందించి ఖమ్మం జిల్లా రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బదిలీపై వెళ్తున్న రెవిన్యూ అధికారి వహీదా సుల్తానా మరియు గతంలో ఏఎస్ఓ గా విధులు నిర్వహించి రెవిన్యూ డివిజనల్ ఉపగనాంక అధికారిగా బదిలీపై వెళ్లిన సుమన్, ఖమ్మం అర్బన్ కి బదిలీ అయిన భూ భారతి ఆపరేటర్ ప్రవీణ్ లకు తహశీల్దార్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు అనంతరం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మరియు రెవిన్యూ సిబ్బందితో కలిసి వారిని ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి అభినందించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మరియు రెవిన్యూ సిబ్బంది మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడి ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అనంతరం రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా మాట్లాడుతూ ఇక్కడి రెవిన్యూ సిబ్బందితో ప్రజలతో సత్సంబంధాలు చిరస్థాయిగా గుర్తిండిపోతాయన్నారు. విధి నిర్వహణలో అధికారులతోపాటు ప్రజలు అందరూ ఎంతగానో సహకరించారని, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కే లక్ష్మీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ పేరిట నిరుద్యోగులకు మోసం

టి మీడియా, జులై16,ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామంటూ ఫైనాన్స్ సంస్థ మోసానికి పాల్పడింది. పట్టణంలోని జాదవ్ కృష్ణ అనే వ్యక్తి డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట కార్యాలయాన్ని ప్రారంభించారు. తమ కార్యాలయంతో పాటు ఫైనాన్స్ ఇవ్వడం వసూలు చేయడం లాంటి ఉద్యోగాలు ఇస్తామంటూ ఒక్కొక్కరు వద్ద నుంచి రూ. 20వేలు వసూలు చేశారు.జిల్లా కేంద్రంతోపాటు ఉట్నూర్ ప్రాంతంలో దాదాపు 300 మంది నుంచి వసూళ్లకు పాల్పడ్డారు. నెలరోజులుగా రేపు మాపు ఉద్యోగం అంటూ డబ్బులు ఇచ్చిన వారిని మభ్యపెడుతూ వచ్చారు. బుధవారం కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో అక్కడికి చేరుకున్నవారు ఆందోళన చేపట్టారు. నిరుద్యోగుల నుంచి వసూళ్లకు పాల్పడిన డిజిటల్ మైక్రో ఫైనాన్స్ నిర్వాహకులు జాదవ్ కృష్ణ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

పిహెచ్సిని తనిఖీ చేసిన ఎన్సిడి అధికారి

టీ మీడియా జులై 16, ముదిగొండ :

మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)ను నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ (ఎన్సిడి) ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా ల్యాబ్, ఫార్మసీ,వ్యాక్సిన్ గదులను తనిఖీ చేసి సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవితో ఆయన మాట్లాడారు.హైపర్ టెన్షన్,షుగర్, బిపి మందులను సకాలంలో రోగులకు అందించాలన్నారు.తినే ఆహారంలో ఉప్పు తగ్గించు కోవాలని,ప్రతిరోజు వ్యాయామం చేస్తూ జీవన విధానాన్ని మార్పు చేసుకుంటే రోగాలను దూరం చేసుకోవచ్చని ఆయన ప్రజలకు సూచించారు.ఈకార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, ఫార్మసిస్ట్ సత్యవతి,స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్యవంతంగా చేపట్టాలన్నారు.రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని సూచించారు.స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకు రాకపోకులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మం చారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులకు సన్మానం

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

పెబ్బేరు మున్సిపాలిటీలో మున్సిపల్ నూతన కార్మికుల సంఘం ఎన్నుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మణికంఠ నూతన కమిటీ సభ్యులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం మున్సిపల్ కార్మికుల సమస్యల పై పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ ఉప అధ్యక్షుడు జాకీర్, ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, జనరల్ సెక్రెటరీ అమెర్, మధు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఉర్రూ యాత్రికులకు సన్మానం

పెబ్బేరు పట్టణంలోని జమ మస్జీద్ ఇబ్రహీం మౌలానా, స్మార్ట్ మొబైల్ గౌస్ ఉమ్ర యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ కార్యాలయంలో వారిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.పవిత్రమైన ఉమ్ర యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల ఉప అధ్యక్షుడు ఎం.డి జాకీర్, జాయింట్ సెక్రటరీ అమెర్,ఎస్సి సెల్ అధ్యక్షుడు జయరాజ్, సలాం తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ గిరధావరి1గా కళ్యాణి బాధ్యతలు

టీ మీడియా జులై 16, ముదిగొండ :

మండల కేంద్రమైన ముదిగొండ తాసిల్దార్ కార్యాలయంలో నూతన గిర్దావరి1గా కళ్యాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ గిర్దావరిగా పనిచేసిన ఎస్కే వహీదా బదిలీపై ఖమ్మం ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారు.ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో పనిచేస్తున్న కళ్యాణి ఆమె స్థానంలో ముదిగొండ గిర్దావరిగా బాధ్యతలు చేపట్టారు. తాహశీల్దార్ సునీత ఎలిజిబెత్ పాటు, కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీడీవోగా మల్లెల రవీంద్రప్రసాద్

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి) :

కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ కావటంతో ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ కు ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించారు. నూతన ఎంపీడీవో గా వచ్చేంతవరకు రవీంద్ర ప్రసాద్ ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి.ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో రవీంద్ర ప్రసాద్ ను సహచర కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు అభినందించారు. ఈసందర్భంగా బదిలీపై వెళు న్న ఎంపీడీవో జీ.సురేందర్‌ను సన్మానించారు.

రైతు సంక్షేమంకోసం ప్రార్ధనలు

● కుల మత బేధాలు వద్దు - ఫాస్టర్ ఫెలోషిప్

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి) :

రైతు సంక్షేమ కోసం సింగరేణి మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో బుధవారం ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరం, సీతారాంపురంలో పాస్టర్ బాబురావు ఆధ్వర్యంలో మండల సేవకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్‌రావు మాట్లాడుతూ ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు.రైతులుబాగుంటేనేదేశంబాగుంటుందన్నారు. సేవకులు జాలి ప్రేమ కరుణ కలిగి నడుచుకుంటూ అనాధలకు, పేదలకు, దిక్కులేని వారిని ఆదరించమని బ్రెబిల్ చెప్పుతుందని ఆ ప్రకారముగా సే

వానాకాలంలోనూ కరెంట్‌కు డిమాండ్

- పొంచి ఉన్న విద్యుత్తు కోత
- 21 శాతానికే పరిమితమైన సాగు

టి మీడియా, జులై16,హైదరాబాద్ బ్యూరో :

వర్షాకాలం మొలదలై నెలన్నర గడుస్తుండగా వరుణుడు ముఖం చాటేశాడు. దీంతో పలు జిల్లాల్లో లోటు వర్షపాతం కనిపిస్తోంది. వ్యవసాయంతో పాటు గృహ అవసరాలకు వినియోగం పెరగగా జిల్లాలో విద్యుత్ డిమాండ్? పెరుగుతోంది. వరి నార్లు ముదరడంతో పాటు పత్తి, ఆరుతడి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ రైతులు పావలా వంతు కూడా పంటలను సాగు చేయలేదు.కరీంనగర్? జిల్లాలో ఈ వర్షకాలంలో 2.76 లక్షల ఎకరాల్లో జిల్లాలో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయనున్నారు. ఏటా ఎస్సారెస్పీ కాలువ నీరు వస్తున్నప్పటికీ చాలా మంది బోరు నీటిని కూడా వినియోగిస్తున్నారు. జిల్లాలో మొత్తం 77000 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి రోజు 5.8 మిలియన్? యూనిట్ల విద్యుత్ డిమాండ్? ఉంది. గత 6 రోజుల ఉపయోగం పరిశీలిస్తే జూన్? 14వ తేదీన 5.07 మిలియన్? యూనిట్ల వాడారు. వర్షాలు లేకపోవడం, బోర్ల నీటిని వినియోగించడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇలానే ఉంటే విద్యుత్ కోతల ప్రమాదం కూడా లేకపోలేదు.21 శాతానికే పరిమితమైన సాగు : ఇప్పటివరకు రైతులు 21 శాతమే నాట్లు వేశారు. లోటు వర్షపాతమే దీనికి కారణం. గత సంవత్సరం జులైలో వర్షపాతం 83.8 మి.మీ ఉండగా ప్రస్తుతం 55.2 మిల్లీమీటర్లకే పరిమితమైంది. ఇప్పటివరకు జిల్లాలో వరి 16,725 ఎకరాలు, పత్తి 41,578 , కందులు 9, మొక్కజొన్న 140, పెసరు 4, ఇతర పంటలు 4 ఎకరాల్లో మొత్తం 58,460 ఎకరాల్లో సాగు చేశారు. 21 శాతానికే పరిమితమైంది. పత్తి పంటకు ట్రాక్టర్ల సాయంతో నీటి తడులను రైతులు అందిస్తున్నారు. వాగుల్లో బోర్లు ఒట్టిపోతుండటంతో కొత్తగా నిర్మించేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు పంటలను కాపాడుకునేందుకు రైతులు ఇష్టానుసారంగా విద్యుత్ ఉపయోగిస్తున్నారు. నిరంతరం మోటర్లు పని చేయడంతో కరెంట్ వాడకం పెరిగిపోతోంది. దీనివల్ల ప్రభుత్వంపై భారం పెరుగుతోంది. రైతులు కాస్త పొదుపుగా వినియోగిస్తేనే విద్యుత్ ఆదా కానుంది.ఎండిపోతున్న బోర్లు, బావులు : రాష్ట్రంలో గత రెండేళ్ల కాలంలో ఆశించిన మేర వర్షపాతం లేకపోవడం, వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడంతో నీటి వినియోగం బాగా పెరిగింది. దీంతో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు, బావులు ఎండిపోతున్నాయి. మే నెల చివరి వారంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడంతో రైతులు సంబరపడి సాగుకు సిద్ధమయ్యారు. జూన్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు అనుకున్నంత మేర వర్షాలు కురవలేదు. దీంతో వరి, పత్తి, ఇతర పంటలను అంతంత మాత్రంగానే వేశారువ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లే ఆధారం : రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం పంటల సాగును వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. కొన్ని రోజుల క్రితం కురిసిన ఓ మోస్తరు వానలతో అన్నదాతల్లో ఆశలు చిగురించాయి. కానీ అన్ని ప్రాంతాల్లో ఆశించిన మేర వర్షాలు కురవడం లేదు. దీంతో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మీదనే రైతులు ఆధారపడుతున్నారు.

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహశీల్దార్ల, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లతో రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు పరిష్కార మయ్యాయి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆగస్టు 15 నాటికి ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లేకుండా చూసుకోవాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. అందువల్ల వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసుకొని అవసరమైన వారికి వెంటనే నోటీసులు పంపించాలని సూచించారు.ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. చాలా దరఖాస్తులు తహసిల్దార్ లాగిన్ లోనే పరిష్కరించ వచ్చని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ లాగిన్ కు పంపించాల్సింది ఆర్డీఓ కు మిగిలినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులకు తప్పకుండా రికార్డులు పెట్టాలని, ఒకవేళ ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి ఉంటే స్పీకింగ్ ఆర్డర్ ద్వారా తిరస్కరించి దరఖాస్తు దారుకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్లు, డిటీ లు, ఆర్ ఐ, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో సీటు సాధించిన ఎక్సలెంట్ విద్యార్థులు

టి మీడియా, జులై 16, పినపాక ప్రతినిధి:

పినపాక మండలం లోని ఎక్సలెంట్ భాషా హై స్కూల్ కు చెందిన రామటెంకి స్నితిక్ , సాలెంద్ర ప్రీతం యాదవ్ జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వేల మంది విద్యార్థులు పోటీ పడ్డ పరీక్షలో తమ విద్యార్థులు విజయం సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం ఎక్సలెంట్ భాష హై స్కూల్ కి మాత్రమే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా రామటె%శీ%కి స్నితిక్ , సాలేంద్ర ప్రీతం యాదవ్ లను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరెస్పాడెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

- టిడిపి నాయకులు ఎం.డి జహంగీర్

టీ.మీడియా,జూలై16,చింతూరు:

రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆమె భర్త మఠం విజయ భాస్కర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోమని చింతూరు తెలుగుదేశం సీనియర్ నాయకులు ఏం.డి జహంగీర్ మండిపడ్డారు . బుధవారం చింతూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. రంపచోడవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై మా ఎమ్మెల్యే శిరీష దేవి మఠం విజయభాస్కర్లు శ్రమిస్తున్నారనీ చిన్న సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి వాటిని పరిష్కారం చేయటంతో పాటు తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతానికి భిన్నంగా రంపచోడవరం ప్రజల సౌకర్యార్థం తమ సొంత వాహనాన్ని అంబులెన్సా మార్చిన ఘనత ఎమ్మెల్యే శిరీష దేవికి ఆమె భర్త మఠం విజయభాస్కర్ కు దక్కుతుందని అన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైసిపి కి మాత్రమే దక్కుతుందని ఆయన విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసిన ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని గతంలో గోతుల మయంగా ఉన్న రోడ్లను ఏడాది కాలంలోనే మరమ్మతులు చేశారని అనేక గ్రామాలకు రహదారులు మంజూరి అయినాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే శిరీష దేవి జీతం డబ్బులతో అనేక పి.హెచ్.సి లకు ఇన్వర్టర్ లను అందించి చరిత్ర సృష్టించారని గతంలో రంపచోడవరం నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన దిక్కు లేదని ఇప్పుడు ఎమ్మెల్యే శిరీష దేవి అసెంబ్లీ స్పీకర్ వద్ద ప్రత్యేక అనుమతి తీసుకొని రంప చోడవరం నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘంగా మాట్లాడిన విషయం సుదీర్ఘంగా చర్చించిన విషయం అనేక టీవీ ఛానల్ లో పత్రికల్లో వచ్చింది చదవలేదా మీకు తెలియదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి బుద్ధి తెచ్చుకొని కూటమి ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు బోక్కిలి రాంబాబు, కుంజ సీతారామయ్య సోడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హన్మంత్ రెడ్డిని కలిసిన రాజీవ్ గృహ కల్ప మహిళలు

టీ మీడియా, జులై 16,మేడ్చల్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోని పలు సమస్యల 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కాలనీ వాసులు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేసారు. హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, కాలనీలోని అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరించాలని తెలిపారు . అనంతరం కమిటీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, సంతోషి, పద్మ కుమారి, నాగమణి, జ్యోతి, ఎల్. సుజాత, భారతమ్మ, ఉమా, భాగ్యమ్మ , సుజాత, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

సవలం బుచ్చిబాబుకు నివాళి

టీ.మీడియా.జూలై16.చింతూరు:

సిపిఎం సీనియర్ కార్యకర్తగా ఏడుగురాళ్లపల్లి మాజీ సర్పంచ్ గా పార్టీకి గ్రామపంచాయతీకి విశిష్ట సేవలు అందించినసవలం బుచ్చి బాబు మృతి తీరని లోటు. అమరజీవిగా నిరంతరం ప్రజల్లో ఉంటారని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు సంతాప సభలో తెలియజేశారు.బుధవారం ఏడుగుర్రాలపల్లి గ్రామంలో బుచ్చిబాబు మృతి చెందారని తెలియడంతో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు సురేష్, చింతూరు మండల నాయకులు కారం సుబ్బారావు మల్లం సుబ్బమ్మ సవలం కన్నయ్య పార్థివ దేహానికి పార్టీ పతాకాన్ని కప్పి నివాళి అర్పించడం జరిగినది. ఈ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

కళాకారులను అభినందించిన ఎస్పి

- శబ్దకాలుష్యాన్ని నివారిద్దాం
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాలోని గణేష్ మండప నిర్వహణకు డీజే యజమానులకు అవగాహన నిర్వహించిన ఎస్పీ. ప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలని చిన్న పిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులకు, డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జానపద కళాకారులు, చెక్కభజన మండలి, సాంస్కృతిక కళా మండలి, భజన మండలి వివిధ కళాకారులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి గణేష్ మండపాలు నిర్వాహకులకు ముత్యాలు ఆటపాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్ద తీవ్రత గల డిజె శబ్ద కాలుష్యాన్ని ఉత్సవాలు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్దంగా జరగాల్సిన గణేష్ ఉత్సవాలలో డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలలో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్దంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని పండుగలు సంప్రదాయంగా జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు సహకరిస్తూ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కోరారు.ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బిఎన్ఎస్) 223, 280, 292, 293, 324, (బిఎన్ఎస్ఎస్) 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.అదేవిధంగా మీసాల రాము కళాకారుడు రాసిన "కలియుగం కలికాలం ఏమాయనో" అనే పాట సీడీని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులకు, కళాకారులను ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, వనపర్తి సీఐ, కృష్ణ, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్పేట్ ఎస్సై, నరేష్, ట్రాఫిక్ ఎస్సై,సురేందర్, కవులు కళాకారులు, మీసాల రాములు, సవారయ్య, పాండురంగయ్య,ఉందేకోటి కృష్ణ, గంధం నాగరాజు, శ్యామల, ప్రసన్న రాణి, శ్రీదేవి, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు .

ఓటీపీలను తెలియని వారికి చెప్పొద్దు

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

టీ మీడియా, జులై 16, మేడ్చల్:

100 రోజుల ప్రణాళికలో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్ నందు కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో మెప్మా విభాగంలోనీ స్వయం సహాయక బృందాలకు జూన్ సెకండ్ నుండి ఇప్పటివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బొరంపేట వారు 5 కోట్ల రుణాలను ఇచ్చినారు, అదేవిధంగా ఆన్లైన్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ క్యూఆర్ కోడ్స్, మొదలగు వివరాలను ఎల్ఈడి స్క్రీన్ పైన అందరికీ ఎలా చేయాలో వివరించినారు, ఇప్పుడు ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయి కావున ఎవరు ఓటీపీలను తెలియని వారికి చెప్పొద్దని, అలాగే ఏమైనా సైబర్ సంబంధించిన సమస్య ఉంటే వెంటనే 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ శేఖర్ , రామచంద్ర రావు, ముకుల్ , ఫీల్డ్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, మెప్మా సీఓ మంజుల, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శాంత, రాణి ,మల్లేశ్వరి నాగమణి, ఆదిలక్ష్మి, అరుణ, భవాని, మమత, మహిళ స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు

మంత్రికి అభినందనలు తెలియజేసిన ఎంఈఎఫ్

టీ మీడియా, జులై 16, వనపర్తి బ్యూరో :

ఇటీవల నూతనంగా రాష్ట్ర క్యాబినెట్లో షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ, బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ తరఫున బుధవారం హైదరాబాదులోని (జూబ్లీహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్) మంత్రి వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మాదిగలకు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాసనసభ్యులను తీసుకోవడం ద్వారా మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్టు అయిందని తెలియజేశారు. అదేవిధంగా మంత్రి ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల యొక్క సమగ్ర అభివృద్ధి, గిరిజన, మైనార్టీ వర్గాలకు విద్య,ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.మంత్రి సన్మాన కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోర్ల బాలరాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపోగు కేశవులు, ఎంఈఎఫ్ నాయకులు ఉషోదయ, శుభోదయ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా, జులై 16, మేడ్చల్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన యం.మహేష్ కు రూ.18,500/-, కోట వెంకటేష్ కు రూ.32,500/-, ఎ.ప్రసాద్ కు రూ.26,000/-, మహమ్మద్ షహనాజ్ బేగం కు రూ.60,000/-, షహీన్ ఫాతిమా కు రూ.49,000/-, కొంగరి ఎల్లేష్ కు రూ.60,000/-ల చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలోపేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడమే ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన + ఆచరణ = జీడిమెట్ల పోలీస్

టీ మీడియా, జులై 16, మేడ్చల్:

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ షెల్టర్ ముందు రోడ్డుకి బస్సు షెల్టర్ కి మధ్య రోడ్డు బాగా లేకపోవడం వల్ల ఆర్టీసీ బస్సులన్నీ రోడ్డు మధ్యలో అప్పడం దాని ద్వారా వెనుక వచ్చే ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుండగా ఈ యొక్క సమస్యను జీడిమెట్ల పోలీసులు గుర్తించి ఆర్టీసీ అధికారులను పిలిపించి వారికి విచారించగా ఈ మట్టి రోడ్డు ఇలా ఉండడం వల్ల మేము ఇక్కడ వాహనాలు నిల్పలేకపోతున్నామని ఆర్టీసీ తెలపడంతో తక్షణమే అక్కడ మొరం పోయించి దాన్ని మరమ్మత్తులు చేయించి నేటి నుంచి బస్సులు రోడ్డుపైన కాకుండా బస్ షెల్టర్ లో ఆపేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఆలోచనలను ఆచరణలో పెట్టడంలో ఎప్పుడు ముందుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. వారితోపాటు డిపో మేనేజర్ ఆంజనేయులు, పోలీస్ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరికలు

టీ మీడియా ,జులై 16 ,మదనాపురం :

దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం అజ్జకొల్లు లో సిసి రోడ్ల ప్రారంభోత్సవం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కావలి శివ తన అనుచరులు నర్సింగాపూర్ యువకులు, మదనాపురంకు చెందిన యువకులు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డి కె అరుణమ్మ పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ చేసే అవినీతిని మరియు అమలు చేయని హామీలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎప్పుడు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కొరారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, కో కన్వీనర్ భరత్ భూషణ్, మదనాపురం మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మాధవ రెడ్డి, వనపర్తి జిల్లా మున్సిపల్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి , సుగ్గిరెడ్డి వెంకట్రెడ్డి, బిట్లీ రాజశేఖర్, ముఖ్య నాయకులు నవీన్ రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. విక్రమ్ బుచ్చిరెడ్డి. రాజగోపాల్ రెడ్డి. ఫరూక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీరు విడవడం చాలా ఆనందంగా ఉంది

టీ మీడియా ,జులై 16, ఆత్మకూర్:

దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం సరళ సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ నుండి ఆయకట్టు పంట పొలాలకు అధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి సాగు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవడం, రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నార

ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కే ఉంది

ఎన్నికలకు సమాయత్తం కండి

- డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి) : ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ఇందిరమ్మ సంక్షేమ పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు అడిగే హక్కు ఉందని డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేయటానికి బుధవారం కారేపల్లిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించిన బీఆర్ఎస్‌ను ఎన్నికలలో ఓటు దెబ్బకొట్టాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించి ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని కొనియాడారు. స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు కలిసి కట్టుగా పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీను, బానోత్ హీరాలాల్, ఎండీ.యాకూబ్‌అలీ, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవ్లానాయక్, మల్లెల నాగేశ్వరరావు, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, గుగులోత్ హర్షానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్ డి పట్టా అందుకున్న మహేష్ గౌడ్

టీ మీడియా జులై 16 పాలేరు ప్రతినిధి

:కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామానికి చెందిన అనంతుల మహేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ (పిహెచ్ డి) పట్టాని పొందారు.ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ పర్యవేక్షణలో భూగర్భ రసాయన శాస్త్రంలో బయ్యారం ప్రాంతంలోని ఇనుప ధాతువు అనే అంశంపై చేసిన లోతైన పరిశోధనకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రయాణాన్ని కొనసాగించడం జీవిత లక్ష్యమని తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైంటిఫిక్ గైడెన్స్ ఇవ్వడమే ఆశయమన్నారు.ఈ పరిశోధనలో తనకు మార్గదర్శకులుగా ఉండి వెన్నుతట్టి ప్రోత్సహించిన ప్రొఫెసర్ శ్రీనివాస్ కి, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.పాలేరు గ్రామానికి పేరు తెచ్చిన మహేష్ గౌడ్ ను గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,విద్యావేత్తలు అభినందించారు.

అభివృద్ధి చేసిన ఆశీర్వదించండి

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

టీ మీడియా, జులై 16 ,కొణిజర్ల : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశాలు నివహిస్తున్నారు. ఇందు లో భాగంగా కొణిజర్ల మండలంలో మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు అధ్యక్షతన అమ్మపాలెం ధర్మస్థలీలో ఈ సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతు అభివృద్ధి చేసిన ఆశీర్వదించండి కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలుపొందడానికి మా యొక్క కార్యకర్తలు నాయకులు ఖచ్చితంగా శ్రమించి గెలిపిస్తారుని అసితునను అని అన్నారు.టిఆర్ఎస్ నాయకుల మాటలు వినకూడదని అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, సూరంపల్లి రామారావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మాజీ ఎంపీపీ గోసు మధు, కోసూరి శ్రీను, షేక్ మస్తాన్, చిరంజీవి, కమతం రేణుక, జిల్లా మహేష్, మాజీ ఎంపీటీసీ అనూష, రాంపూడి రోశయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల ప్రసాద్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొండయ్య, వెజెండ్ల సాయి,రెడ్డబోయిన ముత్తారావు, ఇనుకొండ రాంబాబు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, ధరవత్ శంకర్ నాయక్, గూగులోతు మురళి, వాంకుడోత్ అనిల్, తెళ్ళూరి వీరయ్య, మూడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ బెంచర్స్ అనే పదం ఇక చరిత్రే..

-ఆ స్కూల్‌లో నయా విప్లవం

టీ మీడియా, జులై 16, తిరుమలగిరి: సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు పలు పద్ధతులను అవలంబించారు. క్లాస్ రూమ్‌లో ఉపాధ్యాయులతో ఎక్కువ ఇంట్రాక్ట్ అవుతున్న విద్యార్థులే మెరుగైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. క్లాస్ లో కానీ వెనుక బెంచీలో కూర్చున్న విద్యార్థులు మాత్రం రాణించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులు అందరిలో ఒకే రకమైన ప్రతిభను పెంచేందుకు సరికొత్త విధానానికి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. ఇందుకు కేరళలో విజయవంతమైన 'యూ-షేప్డ్ బెంచీల' విధానాన్ని తమ పాఠశాలలో ప్రవేశ పెట్టారు. విద్యార్థులందరినీ ఒకే సమాంతర వేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.

ఈ మార్పు ఎందుకంటే ?

సాధారణంగా తరగతి గదుల్లో వెనుక కూర్చునే విద్యార్థులు ఉపాధ్యాయులతో నేరుగా సంభాషించడానికి సంకోచిస్తుంటారు. వారి ప్రశ్నలు, సందేహాలు నిశబ్దంగానే మిగిలిపోయే అవకాశం ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగానే 'యూ-షేప్డ్' విధానం తెరపైకి వచ్చింది. ఈ రకమైన బెంచీల అమరికలో విద్యార్థులందరూ ఒకరికొకరు అలాగే ఉపాధ్యాయుడికి అభిముఖంగా కూర్చోవడం విశేషం. దీనివల్ల ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుడితో నేరుగా సంభాషించే అవకాశం లభిస్తుంది. ఈ నూతన విధానానికి తిరుమలగిరిలో తొలి అడుగు పడింది. తిరుమలగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందుగా 10వ తరగతిలోని మూడు క్లాసుల్లో ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రారంభంలో కొంత ఆశ్చర్యం వ్యక్తమైనా విద్యార్థులు ఈ మార్పును ఎంతగానో ఆస్వాదిస్తున్నారని పాఠశాల హెడ్ మాస్టర్ దామెర శ్రీనివాస్ తెలియజేశారు. వెనక బెంచ్ విద్యార్థులు అనే పదాన్ని పూర్తిగా తొలగించడమే ఈ ప్రయత్నం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అందరూ ఒకే విధంగా చూసుకుంటూ ఉపాధ్యాయుడితో స్పందించడం అలాగే వెనుకబడిన విద్యార్థులు కూడా సంకోచం లేకుండా ప్రశ్నలు అడిగేలా ప్రోత్సహించడం ఈ విధానం యొక్క లక్ష్యమని చెబుతున్నారు. ఈ వినూత్న బోధనా విధానం రాష్ట్ర వ్యాప్తంగా ఇతర పాఠశాలలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, సానుకూల అభ్యాసన వాతావరణం కల్పించడంలో ఈ 'యూ-షేప్' విధానం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.

ప్లాంటేషన్ పోడులో... ఘర్షణ



- గుడిసె ను తొలగింపుకు ఫారెస్టు యత్నం
- అడ్డుకున్న పోడుదారులు

టీ మీడియా,జులై16,సింగరేణి(కారేపల్లి):

కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడులో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమం ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ధ్రోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లుగా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్‌డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు.

చర్చలకు పిలిచి గుడిసె పీకేయత్నం

పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్‌డీవో వస్తున్నారని చర్చలకు రావాలని రేంజర్ కబురు చేశారు. చర్చలకు ప్రజాసంఘాల నాయకుల్కెన కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, చందినీ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్ఆర్వో పీ.ఏపాప్రొడిటర్స్ ఎఫ్ఎస్‌వో చకవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్‌కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసివేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతో పాటు అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. కరపటి అరుణ, మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. మహిళలని చూడకుండా మగ ఫారెస్టు అధికారులు దౌర్జన్యంచేస్తూ మెడపట్టి, జుట్టుపట్టి లాగారు. పోడుదారులు వారిని ఎదురించి నిలిచారు. ఘర్షణను కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, చందినీ లు నివారించే ప్రయత్నం చేసినా ఫారెస్టు అధికారులు మొండిగా వ్యవహరించి మహిళలపై దౌర్జ్యంకు దిగారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై జి.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సై గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు పిర్యాదులు చేసుకున్నారు.

పోడుదారులపై దాడులు చేయటం అవివేకం - ప్రజాసంఘాలు

ప్లాంటేషన్ పోడు బాధితులకు న్యాయం కుండా చర్చలకు పిలిచి మహిళలని చూడకుండా బూతులు తిడుతూ దౌర్జన్యం చేయటాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు లు ఖండిరచారు. మహిళ పారెస్టు అధికారులు ఉన్నా పోడు మహిళలపై మగ అధికారులు దాడులకు దిగటం క్షమించరానిదన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫారెస్టు అధికారులు సమస్యను పరిష్కరించకుండా పేదలను దాడులకు దిగి రెచ్చగొట్టె చర్యలు చేయటం అవివేకమన్నారు. ప్లాంటేషన్‌లో 23 మంది రైతులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు కోరారు.

ఒకేరోజు ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్య

-అసలేం జరుగుతోందక్కడ?

టీ మీడియా,జులై16,వరంగల్‌బ్యూరో : వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజి గూడ గ్రామానికి చెందిన నవీంద్ర (16) అనే బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామానికి చెందిన తిమ్మగల్ల నవీన్ కుమార్ అనే యువకుడు తమ బాలికను వేదించేవాడు. గతంలో పాలమాకుల కస్తుర్భా పాఠశాలలో చదువుతుండగా అక్కడికి కూడా వెళ్ళేవాడని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. యువకుడు పదే పదే బాలిక కోసం పాఠశాలకు వస్తూ ఉండడంతో ఇతర విద్యార్థులపై ప్రభావం పడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ టీసీ ఇచ్చి పంపారు. అప్పటి నుండి బాలిక ఎవరితో సరిగ్గా మాట్లడటం లేదని తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పక్కన ఉన్న షెడ్‌లో బాలిక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక మృతి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు.

క్లాస్ రూంలో ఉరి వేసుకుని మరొకరు..

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మునగాల మండలం కలకోవ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ నిమ్మ వెంకటేశ్వర్లు, వసుంధర దంపతులకు కుమార్తె తనూషా మహాలక్ష్మి (14) నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి చదువుతోంది. జులై 4న జ్వరంతో బాలిక ఇంటికి వెళ్లింది. తిరిగి జులై 6వ తేదీన పాఠశాలకు వచ్చింది. ఆదివారం తనూషా తల్లి పాఠశాల వచ్చి భోజనం పెట్టి వెళ్లింది. సోమవారం సాయంత్రం తండ్రి వెంకటేశ్వర్లు కూడా పాఠశాలకు వచ్చి తనూషాను చూసి వెళ్లాడు. ఏంజరిగిందో తెలియదుగానీ మంగళవారం తెల్లవారుజామున తనూషా పాఠశాలలోని పదో తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించింది. సంఘటన జరిగిన రోజు రాత్రి విధుల్లో ఉన్న హిందీ ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల ప్రత్యేకాధికారి వెంకటరమణకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఇంటిపై బెంగతో ఇంకొకరు..

నారాయణపేట జిల్లా భూత్పూర్‌కు చెందిన సాయి శ్రుతి గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని KGBVలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఏం జరిగిందో తెలియదుగానీ మంగళవారం పాఠశాలలోని మొదటి అంతస్తు నుంచి సాయి శ్రుతి కిందకు దూకేసింది. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పాఠశాల సిబ్బంది వెంటనే గద్వాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ బాలిక వెన్నెముకకు తీవ్రగాయమైందని వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. సాయిశ్రుతి ఇంటిపై బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పాఠశాల స్పెషలాఫీసర్ పద్మావతి తెలిపారు. ఇటీవల గురుకుల పాఠశాలల విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతుండటం తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతోంది. రేవంత్ సర్కార్ ఇకనైనా వీటిపై దృష్టి పెట్టి విద్యార్థుల జీవితాలను కాపాడాలంటూ మొరపెట్టుకుంటున్నారు.

ఐ టి సి సహకారంతో టాయిలెట్ల నిర్మాణం

-శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు

టి మీడియా, జూలై 16,భద్రాచలం:భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ ఎదురుగా, కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఐ టి సి సి ఎస్ ఆర్ నిధులు 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగు దొడ్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. భక్తులకు, మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా గోదావరికి వెళ్లే దారిలో మరియు బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్ లోని డిగ్రీ కాలేజ్ సమీపంలో టాయిలెట్లు నిర్మాణం చేపట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. టాయిలెట్లు నిర్వహణ చేపట్టే సిబ్బంది టాయిలెట్లను ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐ టి సి అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు కనకమెడల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యస్.బి.ఐ.టి.లో కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలు

టీ మీడియా,జులై16,ఖమ్మం బ్యూరో:ప్రపంచ గతిని మార్చగల శక్తి కృత్రిమ మేధకు ఉందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కృత్రిమ మేధ ప్రశంసా దినోత్సవ వేడుకలలో పాల్గన్న కృష్ణ డిప్లోమా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రేపటి భవిష్యత్తును నేటి ఆవిష్కరణలు నిర్ణయిస్తాయని తెలిపారు. ఇంటర్నెట్ తర్వాత విప్లవాత్మక మార్పులను కేవలం కృత్రిమ మేధనే సాధించగలిగిందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి.యస్.ఈ. (ఏఐ అండ్ ఎంఎల్) విభాగ అధిపతి డా కె. స్ఫూర్తి మాట్లాడుతూ అతిచిన్న స్పామ్ ఫిల్టర్స్ నుండి అత్యంత కఠినమైన రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ మరియు రక్షణ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రాముఖ్యతను తెలియజేసారు.కళాశాల సి.యస్.ఈ. విభాగపు అధిపతి డా? సుప్రియా మీనన్ తన ప్రెజెంటేషన్ ద్వారా మరింత లోతుగా విద్యార్థులకు ఏఐ ఉపయోగాలను వివరించారు. ఏఐ వలన భవిష్యత్తులో ఉద్యోగాల కొరత ఏర్పడదని కాని వాటి నైపుణ్యాల వలన ఉద్యోగ స్వభావం మారుతుందని అభిప్రాయపడ్డారు.ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఒక సాధనం అని దానిని సమాజ శ్రేయస్సు కోసం మాత్రమేఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ సూచించారు. ఈ రోజులలో ఇంజనీరింగ్ కేవలం ఒక విభాగానికే పరిమితం కాదని, ప్రతి రంగంలోను కృత్రిమ మేధను జోడించటం అనివార్యం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎఎ జి. ధాత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డిప్లోమా ఇంఛార్జ్ జహీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్,బదిలీలు వెంటనే చేపట్టాలి

-పిఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్న కుమార్

టీ మీడియా, జులై 16, పాలేరు ప్రతినిధి: ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పిఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్నకుమార్ అన్నారు. నేలకొండపల్లి మండలంలోని కొత్తకొత్తూరు, భైరవునిపల్లి, నాచేపల్లి, మంగాపురం, చినతండా, రాయగుడెం, అప్పలనరసింహపురం, కొంగర, కట్టుకాచారం,చెరువుమాదారం పాఠశాలల ఉపాధ్యాయులకు పీఆర్టియు సభ్యత్వం ఇవ్వడంతో పాటు జనరల్ ఫండ్ తీసుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటుగా పీఆర్సీ పెండింగ్ డిఏలను త్వరితగతిన పరిష్కరించాలనికోరారు.ఉపాధ్యాయ ప్రమోషన్లు,బదిలీలు షెడ్యూల్ వెంటనే విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ పోస్టులను వెంటనే డిఎస్సీ ద్వారాభర్తీచేయాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలోపీఆర్టియుమండలఅధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీనివాసరావు,సురేష్,రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు,నందిగామ జయరాజు, బెల్లంకొండసత్యనారాయణ, నాళంవెంకటేశ్వరావు, బొమ్మశ్రీనివాస్రావు, పులిఅప్పారావు,గుత్తికొండ రాజు,రెహానా,అనూష, క్రాంతికుమార్,నరేష్, అన్నపూర్ణ, తదితర పిఆర్టియు నాయకులు పాల్గొన్నారు.

కూరపాటి మరియమ్మ అకాల మరణం

నివాళులు అర్పించి న దాసరి శ్రీనివాస్

టీ మీడియా,జులై16,నేలకొండపల్లి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన కూరపాటి మరియమ్మ అకాల మరణం చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ తన మిత్ర బృందంతో కలిసి మరియమ్మ పార్థివ దేహాన్ని సందర్శించినివాళులర్పించారు మరియమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటు కుమ్మరి ఆనందరావు నల్లవాది రామారావు కొరపాటి పెద్ద భద్రయ్య నూకమల్ల ఉన్నాయా రాజు బుచ్చి రాములు రామయ్య తదితరులు పాల్గొన్నారు